324)రామక్రియ

ప॥ వారి వారి భాగ్యములు వ్రాసి వున్నవి నొసళ్ళ। ధీరతతోనేది మేలో తెలిసికోరో॥

చ॥ అట్టే కొందరు మతములన్నియు నేకమని। పట్టవర్ధనము నెత్తిబెట్టి చూపిరి।
జట్టి గొందరు జీవులు జంగమే లింగముగాని-। పుట్టుగెల్లా భస్మమని పూనుక చూపిరి॥

చ॥ కొందరు నేమియును లేదు కొట్టగొనలయమని। అందివట్టి లలాటశూన్యము చూపిరి।
కందువ గొందరు లక్ష్మీకాంతు డంతరాత్మయని। ముందే నామము శ్రీచూర్ణము బెట్టి చూపిరి॥

చ॥ చెలగి దిష్టమిపుడు శ్రీవేంకటేశుడు। అలమేలుమంగపతియై యున్నవాడు।
యిలవీర నీదాసుల కిట్టిబాగ్యరేఖలు। వలసినవారికెల్లా వ్రాసినాడితడు॥